# పందుల పెంపకం

## నమూనా ప్రాజెక్ట్



శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం

తిరుపతి

# పందుల పెంపకం
## నమూనా ప్రాజెక్ట్

అనువాదం

**డా॥ డి. తమ్మిరాజు**

**శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం**

**తిరుపతి**

# పందుల పెంపకం
## నమూనా ప్రాజెక్ట్

వెల : రూ. 21-00

ప్రతులు : 300

ప్రథమ ముద్రణ : 2013

© ప్రచురణ హక్కు :
శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి

No part of this publication may be reproduced or transmitted in any form by any means, electronic or mechanical, inlcuding photocopy, recording or any information storage and retrieval system, without permission in writing from the copyright owners.

ప్రతులకు :
**శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం**
డా॥ వై.యస్.ఆర్. భవన్, తిరుపతి - 517 502
చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: **(0877) 2248006, 2248068, 2248155, 2248621**

ముద్రణ :
**సాయిలిఖిత ప్రింటర్స్**
ఖైరతాబాద్, హైదరాబాద్. ఫోన్: 65545979

# కృతజ్ఞతలు

జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్

వారి ప్రాజెక్ట్ నియమావళిని తెలుగులో తర్జుమా చేయడమైనది.

అనుమతి మంజూరు చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

# పందుల పెంపకం

## (జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్ వారి నియమావళి)

**పందుల పెంపకం ఎందుకు చేపట్టాలి?**

పెరుగుతున్న జనాభా అవసరాలకనుగుణంగా ఆహార మరియు పౌష్టికాహార భద్రత సాధించడానికి ఒక సమగ్ర పశుపోషణ విధానం అవసరం. బ్రాయిలర్ కోళ్ళ తరువాత మాంస ఉత్పత్తి మరియు మేతని మాంసంగా మార్చే అత్యంత శక్తి వంతమైన వనరు – పందుల పెంపకం. అలాగే వీటి యొక్క వెంట్రుకలు మరియు పేడను సమర్థనీయమైన ఎరువుగా వినియెగిస్తున్నారు. వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ ప్రాంత రైతులు పందుల పెంపకం ద్వారా ఉపాధి మరియు అదనపు ఆదాయం పొందడం ద్వారా వారి జీవన విధానాన్ని మెరుగు పరచుచున్నది.

**పందుల పెంపకం వల్ల ఉపయోగాలు**

1) బ్రాయిలర్ కోళ్ళు తప్ప, మిగతా జంతువులలో ముఖ్యంగా పందులలో మేత వినియోగ శక్తి అధికంగా ఉండి ఇచ్చిన మేతని మాంసంగా రూపొందిస్తుంది.
2) పందులు అన్ని రకాల మేత దినుసులు వినియోగిస్తారు. వివిధ ధాన్యాలు, గడ్డిపరకలు, చెడిపోయిన దాణా మరియు మిగులు చెత్తని వినియోగించి పోషకాహార విలువలున్న మాంసంగా తయారు చేస్తుంది.
3) పందులు త్వరితగతిన ఎక్కువ పిల్లలను పెడుతుంది. ఆడపంది 8–9 నెలల వయస్సులో ఎదకు వస్తుంది. సంవత్సరానికి రెండు సార్లు ఈనుతుంది. ప్రతి ఈతకు 6–12 పిల్లలను పెడుతుంది.
4) పందుల పెంపకంలో షెడ్డులు మరియు పరికరాలపై స్వల్ప పెట్టుబడి అవసరం ఉంటుంది.
5) పందులలో 65–80 శాతం నికర మాంసం లభిస్తుంది. మిగతా పశువులలో ఇది 65 శాతం మించదు.
6) పంది మాంసంలో ఎక్కువ మోతాదులో కొవ్వు, తక్కువ నీటి శాతం ఉండి అధిక శక్తి కలిగిన పౌష్టికాహారం. ఈ విధమైన లక్షణాలు ఇతర మాంసంలలో లేవు. అలాగే వివిధ రకాల విటమిన్లు అంటే థయమిన్, నియాసిన్ మరియు రైబోఫ్లేవిన్ వంటివి అధిక మోతాదులో పంది మాంసంలో ఉన్నాయి.
7) పందుల పెంటను ఎరువుగా పొలాల్లో మరియు చేపల చెరువులలో వాడుతుంటారు.
8) కోళ్ళ దాణా తయారిలో, సబ్బుల పరిశ్రమలో, రంగులు మరియు ఇతర రసాయిన పరిశ్రమలలో పందులలో నిల్వయున్న క్రొవ్వు విరివిగా వినియోగిస్తారు.

9) పందులు 6–8 నెలల వయస్సులోనే అమ్మకానికి కావలసిన బరువు తూగి వేగవంతంగా లాభాలు అందిస్తాయి.

10) పందుల నుండి వచ్చే ఉత్పత్తులు అంటే మాంసం, బేకన్ హమ్, సాసేజస్, లార్డ్ మొ॥ వాటికి మార్కెట్‌లో మంచి గిరాకి ఉంది.

**పందుల పెంపకంనకు అవకాశాలు**

సమాజంలో నిరుపేద వర్గానికి జీవనోపాధి కల్పిస్తోంది. మేలు జాతి పందులు, సరైన గృహ వసతి, దాణా, శాస్త్రీయ యాజమాన్యం లేకుండా పందుల పెంపకం చేపట్టే అవకాశం లేదు. కాబట్టి శాస్త్రీయ పద్ధతిలో పందుల పెంపకంనకు కావల్సిన ఆర్థిక వెసులుబాటు కల్పించిన పథకాలను సరైన ప్రచారం కల్పించినట్లయితే భారత దేశంలో అధునాతన పందుల పెంపకం చేపట్టబడి, గ్రామీణ ప్రాంతాలలోని చిన్నసైజు పందుల ఫారాలు వృద్ధి చెందుతాయి.

పందుల పెంపకం ద్వారా గ్రామీణ నిరుపేద కుటుంబాలకు జరుగుచున్న మేలు మరియు పందుల పెంపక అభివృద్ధికి గల శక్తివంతమైన అవకాశాలను గర్తించి, భారత ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల ద్వారా శాస్త్రీయ పద్ధతిలో పందుల పెంపకం చేపట్టే విధంగా చర్యలు చేపట్టింది. ఈ దశలో మొదట అడుగు 8 బేకన్ ఫ్యాక్టరీల స్థాపన మరియు వాటికి అనుసంధానించబడిన గ్రామీణ ప్రాంతాలల్లో పందుల పెంపకం చేపట్టినది. మంచి జాతి పందుల లభ్యత పెంచడం కోసం ప్రాంతీయ పందుల ఉత్పత్తి కేంద్రాలు ప్రతి బేకన్ ఫ్యాక్టరీ పరిధిలో ఏర్పాటు చేయబడినవి. పందుల పెంపక కార్యక్రమాలు మరింత విస్తృత పరిచేందుకు 115 పందుల ఫారాలు స్థాపించారు. పందుల పెంపకంనకు బ్యాంకులు, నాబార్డ్ ద్వారా ఋణ సహాయం అందిస్తున్నాయి.

వ్యవసాయ ఋణ విధానం మరియు ప్రణాళిక అమలులో జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు అగ్రగామిగా ఉంది. సమగ్ర గ్రామీణ వృద్ధి సాధించే దిశగా నాబార్డ్ వారు రీఫైనాన్స్ ద్వారా క్షేత్రస్థాయి సంస్థలకు మరియు అనుబంధ కార్యక్రమాను చేపట్టడానికి పెట్టుబడి మరియు ఉత్పత్తి ఋణాలు అందిస్తోంది. ప్రధాన కార్యాలయం మరియు ప్రాంతీయ కార్యాలయాలలోని సాంకేతిక సేవల విభాగం ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అనుసంధానిస్తోంది.

శాస్త్రీయ పద్ధతిలో పందుల పెంపకం చేపట్టేందుకు వీలుగా బ్యాంకులకు రీఫైనాన్స్ ద్వారా లబ్దిదారులకు ఋణ సౌకర్యం కలుగజేస్తోంది. ఋణాలు పొందగోరు రైతులు దగ్గరలోని వాణిజ్య / సహకార / ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు నిర్ణీత ధరఖాస్తులో ప్రతిపాదనలు సమర్పించవలెను. ఈ ధరఖాస్తులు ఆయా బ్యాంకులలో లభించును. సాంకేతిక అధికారి లేదా బ్యాంకు మేనేజర్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయడంలో సహాయపడుదురు. ఈ రిపోర్ట్ ఉంటేనే ఋణం మంజూరు అవుతుంది.

వాణిజ్య పరంగా పెద్ద ఎత్తున స్థాపించే పందుల ఫారం సంబంధించి వివరణాత్మక నివేదిక సమర్పించవలెను. భూమి అభివృద్ధి, షెడ్ల నిర్మాణం మరియు ఇతర కట్టడాలు, పందుల కొనుగోలు, పరికరాలు, ఆదాయం మొదలయ్యేంత వరకు దాణా ఖర్చు మొ॥ వాటికి ఋణం మంజూరు చేసే అవకాశం ఉంది. ఇతర అవసరమైన వస్తువుల ఆవశ్యకతని సంతృప్తికరంగా వివరించినట్లయితే వాటికి కూడా ఋణం మంజూరు అవ్వవచ్చు. అయితే భూమి ధరకు లోను లభించదు. కాని పందుల ఫారం పెట్టేందుకే భూమిని ప్రత్యేకించి కొన్నట్లయితే, దానిని లబ్ధిదారుని వాటా ధనంగా పరిగణిస్తారు.

**పథక సూత్రీకరణ**

వాణిజ్యపరమైన పందుల పెంపక యూనిట్లను మంజూరు చేసే బ్యాంకులు రీఫైనాన్స్ కొరకు నాబార్డుకు ప్రాజక్ట్ సమర్పించవలసి ఉంటుంది. ఈ పథకంలో  భూమి, పశువుల సంతలు, నీరు / దాణ/ పశు చికిత్స సేవలు, పునరుత్పత్తి సౌకర్యాలు, మార్కెటింగ్, శిక్షణ, రైతు అనుభవం మరియు ప్రభుత్వ ప్రాంతీయ పందుల  అభివృద్ధి సంస్థలు అందించే సహాయం మొ॥ వివరములు పొందుపరచవలయును.

అలాగే కొనదలచుకొన్న పందుల జాతి, మరియు సంఖ్య వివరములు, ఉత్పత్తి పనితీరు మరియు విలువ, ఇతర పదార్థములు మరియు ఉత్పత్తి ఖర్చు వివరములు కూడా వివరణాత్మకంగా ఇవ్వాలి. ఈ వివరముల ఆధారంగా మొత్తం ప్రాజెక్ట్ విలువ, బ్యాంకు నుండి పొందగోరే ఋణం, వార్షిక వ్యయం అంటే, ఆదాయం, లాభనష్టాల స్టేట్‌మెంట్, ఋణం తిరిగి చెల్లించే కాల వ్యవధి మొ॥ వాటిని లెక్కించి ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో పొందుపరచాలి.

**మంచి పథకానికి కావలసినవి**

నాబార్డ్ వారు రూపొందించిన నిర్ణీత ధరఖాస్తును దగ్గరలోని బ్యాంకునకు సమర్పించవలెను. సదరు బ్యాంకు వారు సాంకేతిక సాధ్యత మరియు ఆర్థిక మనుగడ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

**సాంకేతిక సాధ్యాసాధ్యాలు**

1) పందుల ఫారం, ఋణం మంజూరు చేసే బ్యాంకునకు సమీపంలో ఉండడం
2) దగ్గరలోని సంత లేదా పందుల ఫారంలలో మంచి జాతి పందుల లభ్యత
3) శిక్షణా అవకాశాలు, సంస్థ వివరములు
4) దాణా, వంటింటి వ్యర్థ పదార్థములు, కూరగాయల మార్కెట్ లో లభ్యమయ్యే వ్యర్థ పదార్థములు, మరియు భారత ఆహార సంస్థల నుండి నూక మొ॥ వాటి లభ్యత.

5) మందులు, టీకాలు మరియు పశువైద్య చికిత్సల అందుబాటు
6) స్కీము ప్రారంభించిన ప్రాంతంలో పశువైద్య సహాయం, పందుల పెంపకం కేంద్రాలు మరియు మార్కెటింగ్ సౌకర్యాల వెసులుబాటు.
7) ఉత్పత్తి మరియు పునరుత్పత్తి సామర్థ్యం తెలిపే సూచికలు.

**ఆర్థికమనుగడ:–** ఈ క్రింది వివరములు పరిగణిస్తారు.

1) ప్రాజెక్ట్ యూనిట్ విలువ
2) దాణా, పశువైద్యం, బీమా, కూలీల కయ్యే ఖర్చు మొ॥
3) మాంసం కొరకు పెంచిన పందుల విలువ, పంది పిల్లలు మరియు ఏరివేసిన పందుల విలువ
4) ఆదాయ వ్యయంల పట్టిక మరియు వార్షిక స్థూల మిగులు వివరములు
5) నగదు ప్రవాహ విశ్లేషణ

**బ్యాంకు నిబంధనలు / అర్హత**

ఋణం తిరిగి చెల్లించే వివరములు, లోను ధరఖాస్తు, భద్రతాంశములు, లబ్దిదారుని వాటా మొ॥ పరిశీలిస్తారు. స్కీము యొక్క సాంకేతిక మరియు ఆర్థిక అంశాలపై క్షేత్రస్థాయి అధ్యయనం చేయబడుతుంది.

**బ్యాంకు ఋణ మంజూరు మరియు పంపిణి**

పై అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మట బ్యాంకు ఋణాన్ని దశల వారిగా పంపిణి చేస్తారు. షెడ్ల నిర్మాణం, పరికరాలు మరియు పందుల కొనుగోలు మొ॥ దశల తర్వాత విడతల వారిగా విడుదల చేస్తారు. నిధుల వినియోగం పై నిరంతర తనిఖీ ఉంటుంది.

**సాధారణ ఋణ నిబంధనలు**

**యూనిట్‌ధర :–** నాబార్డ్ ప్రాంతీయ కార్యలయం వారు రాష్ట్రస్థాయి యూనిట్ ధర నిర్ణయించే కమిటీని ప్రాతీంయ కార్యాలయ అధికారి ఛైర్మన్‌గా ఉండే విధంగా ఏర్పాటు చేస్తారు. ఇందులో అభివృద్ధి సంస్థలు, వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకుల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వీరు ప్రతి ఆరు నెలలకోకసారి యూనిట్ విలువను సమీక్షించి వివిధ బ్యాంకులకు పంపిస్తారు.

**లబ్దిదారుని వాటా (మార్జిన్ మనీ)**

లబ్దిదారులను మూడు వర్గాలుగా నాబార్డు వారు విభజించారు. సబ్సిడీలేని సందర్భంలో ఈ క్రింద పేర్కొన్న విధంగా లబ్దిదారుని వాటాను వసూలు చేస్తారు.

| వ.నెం. | వర్గం | లబ్ధిదారుని వాటా |
|---|---|---|
| 1 | చిన్నకారు రైతులు | 5% |
| 2 | మధ్యస్థ రైతులు | 10% |
| 3 | పెద్ద రైతులు | 15% |

**లబ్ధిదారులకు వర్తించే వడ్డీ రేటు**

భారత రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలకు లోబడి వివిధ బ్యాంకులు వడ్డీరేటును నిర్ణయించుకునే వెసులు బాటుకలదు. ఇక్కడ పొందుపరచబడిన నమూనా ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో 12% వడ్డీగా తీసుకొని లెక్కలు వేయడం జరిగినది.

**భద్రత :**

నాబార్డ్ / భారత రిజర్వ్ బ్యాంకు వారి మార్గ దర్శకాలకు అనుగుణంగా ఉంటుంది.

**ఋణం తిరిగి చెల్లించుకాలం:**

ఋణం తిరిగి చెల్లించే వ్యవధి స్థూల మిగులు ఉత్పత్తిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 5 నుండి 6 సంవతసరాల కాలవ్యవధిలో  అర్థ సంవత్సర / సంవత్సర కాలంలో వాయిదా చెల్లించే పద్దతి ఉంటుంది.

**బీమా:-**

పందులను ప్రతి సంవత్సరంనకు గాని దీర్ఘకాలిక మాస్టర్ బీమా చేయించాలి. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథక లబ్దిదారు కానట్లయితే ప్రస్తుతం 6 శాతం ప్రీమియం చెల్లించాలి.

# పందుల పెంపకం - ఆదాయ వ్యయాలు

1. యూనిట్ పరిమాణం — 10 ఆడపందులు + 1 మగపంది
2. పెంపకం విధానం — పాక్షిక సాంద్ర పద్ధతి
3. రాష్ట్రం — ఆంధ్రప్రదేశ్
4. యూనిట్ ధర (రూ॥) — 1,86,680
5. బ్యాంకు ఋణం (రూ॥) — 1,58,860
6. మార్జిన్ సొమ్ము (రూ॥) — 28,029
7. ఋణం చెల్లించు కాలం (సం॥) — 5 సం॥లు, 1 సం॥ అదనం
8. వడ్డీ రేటు (%) — 12
9. బి.సి.ఆర్. (15% డిఎఫ్) — 1.54%
10. ఎన్.పి.డబ్ల్యు (15% డిఎఫ్) రూ॥ — 197796
11. ఐ.ఆర్.ఆర్. (%) — 68

## పందుల పెంపకంలో ఆదాయ వ్యయాలు
## పెట్టుబడి (10 ఆడ + 1 మగ పంది)

| సంఖ్య | వివరములు | నిబంధనలు | యూనిట్ల సంఖ్య | యూనిట్ ఖర్చు రూ॥ | మొత్తం ఖర్చు రూ॥ |
|---|---|---|---|---|---|
| 1 | షెడ్డు మరియు ఇతర నిర్మాణములు : | | | | |
| | ఎ)ఈనే, పాలిచ్చే పందుల గృహ వసతి (4) | 100 చ॥అ॥ | 400 చ॥అ॥ | 70 | 28,000 |
| | బి) మగ పంది నివాస స్థలం మరియు పునరుత్పత్తి కొరకు స్థలం | 70 చ॥అ॥ ప్రతి మగ పందికి | 70 చ॥అ॥ | 70 | 4,900 |
| | సి) వట్టి పోయిన పందుల గృహం (6) | 20 చ॥అ॥ ప్రతి పందికి | 120 చ॥అ॥ | - | 8,400 |
| | డి) మాంసం కోసం పెంచే పందుల షెడ్-1 | 10 చ॥అ॥ | 200 చ॥అ॥ | - | 14,000 |
| | ఇ) మాంసం కోసం పెంచే పందుల షెడ్-2 | 15 చ॥అ॥ | 300 చ॥అ॥ | - | 21,000 |
| | ఎఫ్) సామాను భద్రపరచుగది | - | 100 చ॥అ॥ | 120 | 12,000 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2. | మంచినీటి సరఫరా (బోరు / బావి, విద్యుత్‌తో నడిచే పంపుసెట్, నీళ్ళ ట్యాంక్) | ఏకమొత్తం | | | 15,000 |
| 3. | పరికరముల ఖరీదు | ఏక మొత్తం | | | 2,000 |
| 4. | పందుల ఖరీదు : | | | | |
| | ఎ) ఆడ పందులు | - | 10 | 1800 | 18.000 |
| | బి) మగ పందులు | - | 1 | 2500 | 2.500 |
| 5. | మొదటి సం॥లో రికరింగ్ ఖర్చు : | | | | |
| | ఎ) సంతానోత్పత్తికి | 3 కేజీలు / మగ | 12,208 కేజీలు | 0.75 | 6409 |
| | ఉపయోగపడే పందుల | పంది | | | |
| | దాణా ఖరీదు | 3.5 కేజీ / ఆడపంది | 8,445.25 కేజీలు | 6 | 14,949 |
| | | 70% వంటింటి వ్యర్థ | 3,662.25 కేజీలు | 4 | |
| | | పదార్థములు+30% | | | |
| | | దాణా | | | |
| | బి) పాలు మరచిన పంది | 0.2 కేజీ / పందికిపిల్ల | 1080 కేజీలు | 7 | 7,560 |
| | పిల్లల ఖర్చు | రోజుకు | | | |
| | సి) మొదటి బ్యాచ్ | 1.5 కేజీలు | 1800 | 0.75 | 1,418 |
| | మాంసోపత్పత్తికి | పందికి / రోజుకు | కేజీలు | | |
| | ఉపయోగపడయే పందుల | 70% వంటింటి వ్యర్థ | 810 కేజీలు | 6 | 4,860 |
| | మేత ఖర్చు | పదార్థములు, 30% దాణా | | | |
| | డి) బీమా ఖర్చు | సంతానోత్పత్తికి | | | |
| | | వినియోగపడే పందుల | | | 1,230 |
| | | ఖరీదులో 6% | | | |
| | ఇ) కూలీ ఖర్చు | | 1 | 1,250 | 15,000 |
| | ఎఫ్) మాంసోత్పత్తికి ఉపయోగ | | 117 | | |
| | పడే పాలు మరిచిన పంది పిల్లల | | పంది / నెలకి | 5 | 585 |
| | మందుల ఖర్చు | | 240 పంది/నెల | 3 | 720 |
| | జి) ఇతర వ్యయాలు | | 117 | 5 | 585 |
| | (మాంసోత్పత్తికి ఉపయోగపడే | | పందికి / నెల | | |
| | పాలు మరచిన పంది పిల్లలు) | | 240 పంది / నెల | 3 | 720 |
| 6. | మొత్తం ఖర్చు | | | | 1,86,861 |
| 7. | మార్జిన్ సొమ్ము (15%) | | | | 28,029 |
| 8. | బ్యాంకు ఋణం (85%) | | | | 1,58,831 |

# పందుల పెంపకం - ఆర్థిక, సాంకేతిక అంశాలు

| | | |
|---|---|---|
| 1. | ఆడ పందుల సంఖ్య (6-7 నెలల వయస్సు) | 10 |
| 2. | మగ పందుల సంఖ్య | 1 |
| 3. | బ్యాచ్‌ల సంఖ్య | 2 |
| 4. | బ్యాచ్‌ల మధ్య కాలం (నెలలు) | 3 |
| 5. | సంవత్సరంలో ఈతలు | 2 |
| 6. | ప్రతి ఈతకి ప్రతి పందికి పుట్టే పిల్లలు | 11 |
| 7. | పంది పిల్లలలో మరణ శాతం (పాలు మరచిన పిల్లలు) | 20 |
| 8. | ఎదిగే పందులలో మరణ శాతం | 10 |
| 9. | పెద్ద పందులలో మరణాలను పరిగణనలోకి తీసుకొనలేదు. ఎందుకంటే వాటికి బీమా సౌకర్యం ఉంది కాబట్టి | |
| 10. | పాలు త్రాగు కాలం (నెలలు) | 2 |
| 11. | కావలసిన స్థలం | |
| | మగ పందికి (చ॥అ॥) | 70 |
| | ఆడ పంది + వాటి పిల్లలు (చ॥అ॥) | 100 |
| | ఒట్టి పోయిన పంది (చ॥అ॥) | 20 |
| | 3-5 నెలల వయస్సులో ఉన్న మాంసోత్పత్తికి ఉపయోగపడే పందులు | 10 |
| | 6-8 నెలల వయస్సులో ఉన్న మాంసోత్పత్తికి ఉపయోగపడే పందులు | 15 |
| 12. | సామాను భద్రపరచు గది (చ॥అ॥) | 100 |
| 13. | అదనపు ఆహార అవసరాలు (కేజీలు / రోజుకు) | |
| | మగపంది | 3 |
| | ఆడపంది | 3.5 |
| | పాలుమరచిన పంది పిల్ల | 0.2 |
| | మాంసోత్పత్తికి ఉపయోగపడే పిల్లలు (3-5 నెలల వయస్సు) | 1.5 |
| | మాంసోత్పత్తికి ఉపయోగపడే పిల్లలు (6-8 నెలల వయస్సు) | 2 |
| 14. | మొత్తం మేతలో దాణా శాతం | 30 |
| 15. | మొత్తం మేతలో వంటింటి వ్యర్థ పదార్థాల శాతం | 70 |
| 16. | షెడ్డు నిర్మాణపు ఖర్చు (రూ॥ / చ॥అ॥) | 75 |
| 17. | సామాను భద్రపరచు గది నిర్మాణపు ఖర్చు (రూ॥ / చ॥అ॥) | 125 |
| 18. | మగ పంది ఖరీదు (రూ॥) | 2,500 |

| | | |
|---|---|---|
| 19. | ఆడ పంది ఖరీదు (రూ॥) | 1800 |
| 20. | పాలుమరచిన పంది పిల్లల మేత ఖర్చు (రూ॥ / కేజీ) | 7 |
| 21. | దాణా ఖర్చు (రూ॥ / కేజీ) | 6 |
| 22. | వంటింటి వ్యర్థ పదార్థముల ఖరీదు (రూ॥ / కేజీ) | 0.75 |
| 23. | బీమా (%) | 6 |
| 24. | మందులు, టీకాల ఖర్చు | |
| | పాలు మరచిన / ఎదిగే పందులు (రూ॥ / నెలకి) | 3 |
| | పెద్ద పందులు (రూ॥ / నెలకి) | 5 |
| 25. | విద్యుత్, నీరు, ఇతర వ్యయములు | |
| | పాలు మరచిన / ఎదిగే పందులు (రూ॥ / నెలకి) | 3 |
| | పెద్ద పందులు (రూ॥ / నెలకి) | 5 |
| 26. | కావలసిన కూలీల సంఖ్య | 1 |
| 27. | కూలీ వేతనం (రూ॥ / నెలకి) | 1250 |
| 28. | ప్రతి ఈతలో ప్రతి పందికి పుట్టిన పిల్లలలో (2 నెలల వయస్సు) అమ్మివేసినవి | 4 |
| 29. | ప్రతి ఈతలో ప్రతి పందికి పుట్టిన పిల్లలలో (మాంసోత్పత్తికి ఉపయోగపడే 8 నెలల వయస్సు) అమ్మివేసినవి | 4 |
| 30. | పంది పిల్ల అమ్మకపు విలువ (రూ॥ / పంది పిల్ల) | 600 |
| 31. | మాంసోత్పత్తికి ఉపయోగపడే పంది సగటు బరువు (కేజిలు) | 80 |
| 32. | మాంసోత్పత్తికి ఉపయోగపడే పందుల విలువ (రూ॥ / పందికి) | 1700 |
| 33. | పంది ఎరువు నుండి ఆదాయం | |
| | పాలు మరచిన / మాంసోత్పత్తికి ఉపయోగపడే పంది (రూ॥ / నెలకి) | 2 |
| | పెద్ద పందులు (రూ॥ / నెలకి) | 5 |
| 34. | టన్ను దాణాకి వచ్చే ఖాళీ గోనె సంచులు | 13.3 |
| 35. | ఖాళీ గోనె సంచుల అమ్మకం ద్వారా వచ్చే ఆదారం (రూ॥ / సం॥) | 6 |
| 36. | షెడ్లపై తగ్గింపు విలువ (%) | 5 |
| 37. | పరికరముల తగ్గింపు విలువ (%) | 10 |
| 38 | మార్జిన్ సొమ్ము (%) | 15 |
| 39. | వడ్డీ రేటు (%) | 12 |
| 40. | ఋణం చెల్లించు కాలపరిమితి (సం॥) | 5 |
| 41. | అదనపు కాల పరిమితి (సం॥) | 1 |

## పందుల పెంపకంలో ఆదాయ వ్యయాలు – నగదు ప్రవాహ విశ్లేషణ

## ఋణ చెల్లింపు కాల పరిమితి

బ్యాంకు ఋణం : రూ॥ 1,58,832

వడ్డీ రేటు : 12%

| సం॥ | ఆదాయం | వ్యయం | స్థూల మిగులు | మిగిలిన ఋణం | వడ్డీ | ఋణం వడ్డీ | చెల్లింపు అసలు | నికర మిగులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 15792 | 0 | 15792 | 158832 | 14295 | - | - | 15792 |
| 2. | 19823 | 93630 | 98193 | 177126 | 20775 | 21347 | 37126 | 40292 |
| 3. | 19823 | 93631 | 98193 | 136000 | 16320 | 16320 | 40000 | 41873 |
| 4. | 19823 | 93630 | 98193 | 96000 | 11520 | 11520 | 40000 | 46673 |
| 5. | 19823 | 93630 | 241478 | 56000 | 6720 | 6720 | 56000 | 178758 |

* సగటు ఋణ కాలం మొదటి సంవత్సరంలో 9 నెలలుగా బావించి వడ్డీ లెక్కించడమైనది.

## శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం

డా॥ వై.ఎస్.ఆర్. భవన్, తిరుపతి - 517 502. చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్: (0877) 2248006, 2248068, 2248155, 2248621
ఫ్యాక్స్ :(0877) 2249222 వెబ్‌సైట్ : www.svvu.edu.in